# "నెల నెలా తెలుగు వెన్నెల"

## 30వ సదస్సు విజయవంతం

డాల్లస్, టెక్సాస్: ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం(టాంటెక్స్) ఆధ్వర్యంలో "నెల నెలా తెలుగు వెన్నెల" 30వ సదస్సు డాల్లస్‌లోని ప్యారడైజ్ బిర్యాని పాయింట్ భోజనశాలలో ఘనంగా జరిగింది. సమావేశానికి డాక్టర్ నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. సుదూర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాసానికో మహనీయుడు("మామ") అనే కొత్త శీర్షికలో భాగంగా విజయ చంద్రహాస్ మద్దుకూరి రచయిత, న్యాయవాది, సంస్కర్త త్రిపురనేని రామస్వామి చౌదరి సాహిత్య జీవితంలోని కొన్ని కీలక ఘట్టాలను వివరించారు. ఆహూతులు పలువురు తమ కవితలను, కథలను వినిపించారు. అనంతరం డాక్టర్ వూరిమిండి గేయ రచయితల మీద ఆకస్మిక పరీక్షను ఏర్పాటు చేశారు. ప్రముఖ చిత్ర, గేయ రచయితలు ఆరుద్ర వేటూరి, ఆత్రేయ, సినారే, దాశరథి, శ్రీశ్రీ, సముద్రాల, సిరివెన్నెల రాసిన ప్రముఖ చిత్ర గేయాలకు సంబంధించిన ప్రశ్నోత్తరాలు సభికులకు విజ్ఞానాన్ని అందించాయి. ఆరేళ్ల చిన్నారి పూజిత స్వచ్ఛమైన తెలుగులో దేశభక్తి గేయం ఆలపించి అందరి మనసులు దోచుకుంది. ముఖ్యఅతిథి మైదం చంద్రను వూరిమిండి వేదిక మీదకు సాదరంగా ఆహ్వానించారు. పూర్ణా నెహ్రూ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రసాద్ తోటకూర ముఖ్యఅతిథిని సభకు పరిచయం చేశారు. చంద్ర మాట్లాడుతూ తన సాహితీ అనుభవాన్ని సవివరంగా చెప్పారు. అనంతరం ముఖ్యఅతిథిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి టాంటెక్స్ అధ్యక్షుడు చంద్ర కన్నెగంటి, కమిటీ సభ్యులు రావు కల్వల, విజయ్ చంద్రహాస్ మద్దుకూరి, సురేష్, వూరిమిండి సారధ్యం వహించి సన్మానగ్రహీతకు జ్ఞాపికను అందజేశారు.